# పేపర్ గర్ల్స్!

› 11

ఇంటింటికీ న్యూస్ పేపర్లు పంచుతున్న ప్రమీల, పవిత్ర అక్కాచెల్లెళ్లను సత్కరించిన డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్





మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





› 7

మన ఫ్లైట్... ఎంతో లేట్!

పొగమంచు తదితర కారణాలతో గంటల తరబడి ఆలస్యం

స్పందించిన కేంద్రం.. 6 ఎయిర్‌పోర్టుల్లో వార్ రూమ్‌లు



బుధవారం
WEDNESDAY
17.1.2024

కరీంనగర్
KARIMNAGAR

పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం
Pages: 14+8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 202 ‖ వెల (Price) రూ.6.50

సప్తమి

సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-02. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి రాత్రి 10-07 వరకు. నక్షత్రం: రేవతి తెల్లవారుజామున 3-33 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-06 నుంచి సాయంత్రం 5-38 వరకు. రాహుకాలం: పగలు 12-25 నుంచి పగలు 1-49 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-03 నుంచి పగలు 12-48 వరకు. అమృతకాలం: రాత్రి 1-16 నుంచి రాత్రి 2-47 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## యూరియా కోసం బారులు బారులు



రాష్ట్రంలో పదేండ్లుగా కనిపించని క్యూలైన్లు మళ్లీ మొదలయ్యాయి. ఒకవైపు యాసంగికి అదును దాటిపోతుండటం, మరోవైపు ఎరువుల కొరత ఏర్పడటంతో అన్నదాతలు మళ్లీ రోడ్డెక్కారు. సంక్రాంతి పండుగ పూట యూరియా కోసం పరుగులు తీశారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని సహకార సంఘం వద్ద 7 గ్రామాలకు చెందిన 300మంది రైతులు సోమవారం ఇలా యూరియా కోసం బారులు తీరారు. పోలీసుల బందోబస్తు మధ్య అధికారులు 450 బస్తాలను పంపిణీ చేశారు.

## పంట కరువు

# యాసంగి ఎండుడే!

రాష్ట్రంలో వేగంగా తగ్గుతున్న భూగర్భ జలాలు

- నిరుటితో పోల్చితే 1.47 శాతం తగ్గుదల
- త్వరలో మరింత లోతుకు!
- క్రమం తప్పకుండా చెరువులు నింపిన కేసీఆర్ సర్కారు
- ఈ ఏడాది ఇప్పటికీ చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వం
- బోర్ల కింద సాగు కష్టమే › 10

## నీళ్ల కోసం చెక్‌డ్యాంకు బాంబులు!



పెద్దపల్లి జిల్లా భోజన్నపేటలో చెక్‌డ్యామ్‌ను పేల్చేసేందుకు కొందరు విఫలయత్నం చేశారు. సోమవారం రాత్రి చెక్‌డ్యామ్‌కు కంప్రెషర్‌తో రంధ్రాలు చేస్తుండగా స్థానికులు గమనించడంతో వారు పరారయ్యారు. కాళేశ్వరం మరమ్మతుల పేర ప్రభుత్వం నీటిని తోడేయడం, భూగర్భ జలాలు అడుగంటడంతో యాసంగి పంటలకు నీటిని చెక్‌డ్యామ్‌నుంచి మళ్లించేందుకే దిగువ ప్రాంత రైతులు ఈ చర్యకు పాల్పడినట్టు భావిస్తున్నారు.

# తగ్గిన పేదరికం

**83%**
8 ఏండ్లలో తెలంగాణలో తగ్గిన పేదల సంఖ్య

- కేసీఆర్ పాలనలో జీఎస్డీపీ వృద్ధి ఫలితం
- అతి తక్కువ పేదలున్న రాష్ట్రాల్లో టాప్-3
- దేశంలో అత్యధిక పేదలున్న రాష్ట్రం బీహార్
- వెల్లడించిన నీతి ఆయోగ్ తాజా నివేదిక
- రాష్ట్ర విజయంపై గర్వంగా ఉన్నది: కేటీఆర్



హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా సాగిన పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో పేదరికం గణనీయంగా తగ్గిందని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నీతి ఆయోగ్ వెల్లడించింది. దేశంలో అతి తక్కువ పేదరికం ఉన్న పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో నిలిచినట్టు పేర్కొంది. ఈ నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనకు ఇదో గీటురాయి అని వ్యాఖ్యానించారు. 2005-06 నుంచి ఇప్పటివరకు దేశంలో 'బహుముఖ పేదరికం'పై (మల్టి డైమెన్షనల్ పావర్టీ) నీతి ఆయోగ్ తాజాగా ఒక నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం దేశంలో 11.28 శాతం మంది ఇంకా పేదరికంలో ఉన్నా రు. దేశవ్యాప్తంగా 2013-14లో 29.17 శాతం మంది జనాభా పేదరికంలో ఉండగా.. 2022-23 నాటికి వారు 11.28 శాతానికి తగ్గారు. గత తొమ్మిదేండ్లలో 61 శాతం మేర పేదరికం తగ్గినట్టు నీతి ఆయోగ్ వెల్లడించింది. మొత్తం 24.82 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డట్టు తెలిపింది. దేశంలో అతితక్కువ పేదరికం ఉన్న రాష్ట్రాల జాబితాలో టాప్-3 రాష్ట్రాలు దక్షిణ . › 2వ పేజీలో



# స్టార్టప్ ర్యాం'కింగ్' తెలంగాణ

- స్టేట్ స్టార్టప్ ర్యాంకింగ్-2022లో నంబర్‌వన్
- కేసీఆర్ 9 ఏండ్ల పాలనకు మరో మణిహారం
- పీయూష్ గోయల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 16 (నమస్తే తెలంగాణ): అభివృద్ధిలో తనకు తిరుగులేదని తెలంగాణ మరోసారి నిరూపించింది. కేసీఆర్ 9 ఏండ్ల పాలనలో వేసిన పునాదులపై తెలంగాణ అభివృద్ధి సౌధం ధగధగలాడుతూనే ఉన్నది. ఇప్పటికే అభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో అనేక రికార్డులు సృష్టించిన తెలంగాణ, తాజాగా మరో కలికితురాయిని తన కీర్తి కిరీటంలో అలంకరించుకొన్నది. స్టేట్ › 2వ పేజీలో

## చేనేత కార్మికుడి బలవన్మరణం

- ఉపాధి కరువై.. అనారోగ్యం తీవ్రమై కఠిన నిర్ణయం
- సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో ఉరేసుకున్న చంద్రహాస్
- డబ్బుల్లేక యూపీ నుంచి రాని కుటుంబసభ్యులు
- మున్సిపాలిటీ సిబ్బందితో అంత్యక్రియలు పూర్తి › 2

## వస్త్ర పరిశ్రమను కాపాడండి

- కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరిన్ని కొత్త పథకాలు పెట్టండి
- రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేత కేటీఆర్ సూచన
- సిరిసిల్ల వస్త్ర సంక్షోభం వార్తలపై ఆందోళన › 2

## నివేదిక ఇవ్వండి

- చేనేత నష్టాలపై అధికారులకు మంత్రి ఆదేశం
- సంఘాలకు ప్రభుత్వ ఆర్డర్లు ఇస్తాం: తుమ్మల › 2

# విద్యుత్తు చార్జ్!

**కరెంటు చార్జీల పెంపుపై డిస్కమ్‌లకు కేంద్రం అనుమతి**



- ఎంత ఖర్చు చేస్తే అంత వసూలు చేసుకోండి
- వినియోగదారులపై భారం ఎంతైనా వేయండి
- చార్జీలు ఎప్పటికప్పుడు పెంచుకునే వెసులుబాటు
- విద్యుత్తు (సవరణ) నిబంధనలు-2024 పేరిట గెజిట్

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు వినియోగదారులపై చార్జీల భారం వేసేందుకు వీలుగా కేంద్ర విద్యుత్తు మంత్రిత్వ శాఖ తాజాగా నిర్ణయం తీసుకున్నది. ఇందుకు అనుగుణంగా విద్యుత్తు (సవరణ) నిబంధనలు, 2024 పేరుతో గెజిట్ ప్రచురించింది. దాని ప్రకారం.. ఇకపై డిస్కంలు విద్యుత్తు పంపిణీ చేసేందుకు ఎంత వ్యయం అవుతుందో.. ఆ మొత్తాన్ని వినియోగదారుల నుంచి చార్జీల రూపంలో రాబట్టుకోవాలని స్పష్టం చేసింది. ఇందుకుగాను విద్యుత్తు చార్జీలను ఎప్పటికప్పుడు పెంచుకునేందుకు ఈ తాజా నిర్ణయం వెసులుబాటు కల్పించనున్నది. ఈ నెల 10న ఎలక్ట్రిసిటీ (అమెండ్‌మెంట్) రూల్స్, 2024 పేరిట విడుదల చేసిన గెజిట్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించింది. ప్రతియేటా › 10వ పేజీలో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి, బల్మూరి?

జాబితా సిద్ధం చేసిన అధిష్ఠానం › 10



## తమ్మినేని ఆరోగ్యం విషమం

- గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యలతో తీవ్ర అస్వస్థత
- పరామర్శించిన హరీశ్ › 11











